శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## అట్టహాసంగా జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారం



**బుచ్చి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గోన్నారు. ఆలయ ఇఒ విరుపార్ఘుల గిరికృష్ణా చైర్మన్ ,సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు.మావులూరు శ్రీనివాసులురెడ్డి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ట్రస్టు బోర్డు మెంబర్లుగా గాజుల సుజన, బట్టేపాటి విజయమ్మ, ఆములూరు విమలమ్మ, ఇన్నమూరి త్రిసున్నలక్ష్మి, గుమ్మా రఘురామయ్య, కోటంరెడ్డి రాఘవరెడ్డి, ముంగర శివకుమార్, సూరాయపాళెం రామకృష్ణా, ఎక్స్ అఫిషియా సభ్యులుగా చిక్కుడు వెంకట ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే వీరందరికి పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతు గతంలో జొన న్నవాడ దేవ స్దానం చైర్మన్‌గా చేసిన పుట్టా సుబ్రమణ్యంనాయుడు, బోర్డు మెంబర్లు ఎంతో ఆదర్శవంతంగా ఆలయాన్ని అభివృద్ధి చేశారని మీరు కూడా అదే విధంగా ఆలయ అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించా రు.ఈకార్యక్రమంలో కోవూరు నియోజవకర్గం యువజన విభాగం అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, సీనియర్‌నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, చెర్లో సతీష్‌రెడ్డి ,మోర్ల మురళీ, ఇన్నమూరి నరసింహరావు, వైస్ ఎంపిపి బాలకృష్ణా, జొన్నవాడ నాయకులు పిల్లిళ్ళ మురళీ, వరదరాజస్వామి దేవ స్దానం చైర్మన్ పిల్లిళ్ల సాగర్, బుచ్చిరెడ్డిపాళెం నుండి కౌన్సిలర్లు, నియోజకవర్గ స్దాయిలో వైసిపి నాయ కులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## మైనార్టీ వింగ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మహమ్మద్ రావూఫ్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ వింగ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మహమ్మద్ రావూఫ్‌ను నియమిస్తున్నట్లు పార్టీ అధిష్టానం లిఖితపూర్వకంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిని గుర్తించే మనసున్న మా నాయకులు నరసరావుపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జీ అనిల్‌కుమార్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు వి.ఖాదర్ భాషకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2024లో జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ తిరిగి సీఎం అయ్యేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైఎస్సార్‌సీపీ విజయకేతనానికి నాంది పలుకుతానని తెలిపారు.

## కలిగిరిలో తూనికల కొలతల అదికారులు దాడులు మూతపడ్డషాపులు



**కలిగిరి,పిబ్రవరి17, ప్రభాతవార్త;** కావలి తూనికలు, కొలతలఅదికారులు శనివారం కలిగిరిలో దాడులు నిర్వహించారు.తూనికలు సక్రమంగాలేని షాపుల్లో దాడులు నిర్వహించి జరిమానాలు విదించారు.ఈవార్త తెలుసుకున్న వివిధవాపారస్తులు షపులకు తాళాలువేసి బయటకూర్చున్నారు. వచ్చిన అధికారులు మాత్రం సాయంత్రంవరకు కలిగిరిలోని తీసిన దుకాణాలను తనిఖీలు నిర్వహించి సక్రమంగా లేనివాటిపై కేసులురాశారు. దీనితో శనివారు అనేక షాపులు మూసివేయడంతో కలిగిరి బోసిపోయింది.

## నీకు టిక్కెట్ ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా- మంత్రి కాకాణి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** జిల్లాలో సోమిరెడ్డి లాంటి ప్రత్యర్థి ఉంటే బాగుంటుందని అందరూ ఎమ్మెల్యేలు కోరుకుంటున్నట్లు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఎందుకంటే అలాంటి అభ్యర్థి ఉంటే గెలవడం చాలా ఈజీ అని సోమిరెడ్డిపై కాకాని సెటైర్లు వేశారు. అబద్దాలు చెప్పడంలో సోమిరెడ్డి మించిన వారు లేరని ఆయన ఎద్దేవ చేశారు. కృష్ణపట్నం పోర్టులో కంటెనర్ టెర్మినల్ తరలి వెళ్తుందంటూ అఖిలపక్షం నాయకుల్ని తప్పుదారి పట్టించారన్నారు. కేవలం తనపై బురద చల్లేందుకే సోమిరెడ్డి ఇలాంటి అబద్ధపు మాటలు చెబుతున్నాడని కాకాణి వ్యాఖ్యానించారు. ఎన్నికలు దగ్గర పడే కొద్ది కలెక్షన్ దండుకునేందుకు ఆయన పోర్టు యాజమాన్యాన్ని బెదిరిస్తున్నాడని.. నీ బెదిరింపులకు బెదిరే వాళ్ళు ఎవరు లేరని అన్నారు. రెండు నెలలు ఆగండి నేనేంటో చూపిస్తా.. రెండు నెలలు ఆగండి మా ప్రభుత్వం వస్తుంది అంటూ సోమిరెడ్డి విర్రవీగుతున్నాడని, నువ్వు గెలిచేది లేదు.. నీ ప్రభుత్వం వచ్చేది లేదని కాకాణి జోష్యం చెప్పారు. గెలుపోటములు ఎవరి చేతుల్లో లేవని.. అది ప్రజల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని మంత్రి తెలిపారు.

## గొప్ప ప్రజా సేవకులు వాలంటీర్స్.. ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** సమాజాభివృద్ధిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలో భాగస్తులైన వాలంటీర్లు నాయకుల కంటే కూడా గొప్ప ప్రజా సేవకులని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రశంసించారు. శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 20,21,22,23 ,24,25 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లలో ఆయా సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లకు జరిగిన వా లంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా హాజరైన వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలో అత్యంత కీలకంగా ప్రజలకి సేవలు అందిస్తున్న వాలంటీర్లను ఘనంగా సన్మా నించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వాలంటీర్స్ సమస్యలపైన సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించడం జరిగిందన్నారు. మీ సేవలను ప్రభుత్వం గుర్తించి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర గౌరవ సత్కారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 20వ డివిజన్ ఇన్‌ఛార్జీలు రావు శ్రీనివాసరావు(ఆర్‌ఎస్‌ఆర్), సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.6.47లక్షలు



వలేటివారిపాలెం ఫిబ్రవరి 17, ప్రభాతవార్త మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. ఈ శనివారం స్వామివారికి రూ.6,47,178లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.5, 600లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.21 ,280లు,వివాహాలు వలన రూ.6,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.25,425 లు,వాహనపూజల వలన రూ.4,140లు, ప్రత్యేకదర్శనం రూ.1,48,300లు, స్దలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.880లు, రూముల అద్దెలు రూ.32,170లు,కవర్లు అమ్మకం వలన రూ.5,100లు,అన్నదానం నిమిత్తం రూ.2,09,608లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,85,015లు,విరాళాలు వలన రూ.3,600లు చొప్పున స్వామి వారికి

## నందిపాడులో అక్రమ మద్యం పట్టివేత

**దుత్తలూరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త** దుత్తలూరు మండలంలోని నందిపాడు గ్రామంలో కూల్‌డ్రింక్స్ షాపులో బెల్ట్‌షాపు నిర్వహించి అక్రమ మద్యం అమ్ముతున్నారని సమాచారం రావడంతో దుత్తలూరు ఎస్సై ఉమాశంకర్ తన సిబ్బందితో అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని,అతని దగ్గర నుండి 12క్వాటర్ బాటిళ్ల మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై ఉమాశంకర్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా బెల్డ్‌షాపులు నిర్వహించినా,కోడి పందాలు,పేకట,సంఘవ్యతిరేక కార్యక్రమాలు,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వచ్చింది ఖాళీ కంటైనర్లే

**దిగుమతులు ఏమీలేవు..ఎలాంటి ఎగుమతులు లేవు**
**ధనదాహంతో పోర్టును ముంచేసిన గోవర్ధన్‌రెడ్డి**
**ఉద్యోగులను తీసుకెళ్తానన్నాడు..**
**ఆయన మాఫియాను తీసుకెళ్ళాడు**
**గోవర్ధన్‌రెడ్డిది ఐరన్‌లెగ్**
**కాకాణి జీవితమే అబద్ధాలమయం**
**ఎగుమతులు దిగుమతులు**
**ఇక్కడేనని అధికారికంగా ప్రకటించండి**




**నెల్లూరు ఫిబ్రవరి 17, ప్రభాతవార్త-వైద్యం** కృష్ణపట్నంపోర్టుకి వచ్చిన వెజల్ కంటైనర్లన్నీ ఖాళీ కంటైనర్లేనని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించాడు. శనివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఖాళీ కంటైనర్లకు కేరళలో ఉన్న అదానిపోర్టులో కంటైనర్లను పెట్టుకునేందుకు స్థలంలేక ఇక్కడికి పంపించడం జరిగిందని సోమిరెడ్డి వివరించాడు. ఎగుమతులు దిగుమతులు చేసేపనైతే నేరుగా కంటైనర్ల వద్దకు దిగుమతి కాబడిన సరుకును మీడియా, ఉద్యోగులు, రైతులకు చూపించవచ్చుకదాని కాకాణి సోమిరెడ్డి సూటిగా ప్రశ్నించాడు. ఈనెల 24, 25తారీఖుల్లో వచ్చే ఆఖరి వెజల్ తరువాత పోర్టు ఖచ్చితంగా కంటైనర్ కార్గో మూతపడనుందన్నాడు. దీంతో ఈ రాష్ట్రంలోని 6 జిల్లాలకు సంబంధించిన బియ్యం, పత్తి, మిర్చి, రొయ్య, చేప, పొగాకులాంటి ఉత్పత్తులను ఎగుమతులు చేసేవారని, ఇప్పుడు వాటిని తమిళనాడులోని పోర్టులకు తీసుకెళ్ళాల్సి రావడంత రవాణా ఖర్చులు అదనంగా పడతాయన్నాడు. కృష్ణపట్నం పోర్టు ద్వారా ఎంఎస్‌ఈ, మియాసెక్, హ్యుందాయ్, హాపాక్‌లాయడ్, వన్‌లైన్, సీఎంఎ సీజేఎం తద తర కంపెనీలు లైనర్స్‌గా ఎగుమతులు, దిగుమతులు చేసేవన్నారు. అలాగే దిగుమతులు ఉండవని, తద్వారా రాష్ట్ర ఖజానాకి రూ. 1000కోట్లు నష్టం వాటిల్లనుందని ఆయన తెలిపాడు. ఇప్పటికే 6వేల ఎకరాలు భూములను పోర్టు కోసం రైతులు త్యాగంచేశారని గుర్తుచేశాడు. కంటైనర్ టెర్మినల్ యధావిధిగా కొనసాగిస్తామని అదాని కంపెనీ ప్రకటిస్తుందాని ఆయన అడిగాడు. అదాని, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అధికారికంగా యధాతథంగా ఎగుమతులు, దిగుమతులు సాగుతాయని ప్రకటన చేస్తే గోవర్ధన్‌రెడ్డి చేసేమాటలు నమ్ముతామని సోమిరెడ్డి అన్నాడు. కాకాణి జీవితమే అబద్దాలమయమని, ఆయన చరిత్రంగా నకిలీ పత్రాలు, నకిలీఫోటోలు, నకిలీ మద్యమేనని విమర్శించాడు. ఏనాడు నిజం చెప్పడం అలవాటులేని కాకాణిని ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేయమని చెప్పడమే వృధా అని అన్నాడు. రైతుల త్యాగాలకు అర్థంలేకుండా తమిళనాడుకు కంటైనర్ టెర్మినల్‌ని తరలించి కాలుష్యాన్ని వెదజల్లే కార్గోని ఇక్కడ పరిమితం చేయడం బాధాకరమన్నారు. రాయలసీమ, కోస్తా జిల్లాల రైతుల ప్రయోజనాలు, 10వేల కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టెర్మినల్‌ని ఇక్కడే కొనసాగించాలని ఆయన అదాని, రాష్ట్ర ప్రభుత్వాలకి విజ్ఞప్తిచేశాడు. కాకాణి మాఫియా మీద కోపంతో ప్రపంచంలోనే అత్యం త దనవంతుల్లో ఒకరైన అదానీ సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు ద్రో హం చేయడం అన్యాయమన్నాడు. టెర్మినల్‌ని కొనసాగిస్తే ఆ దరిదా పులకు కూడా కాకాణి టోల్‌మాఫియాని రాకుండా తరిమికొట్టేందుకు అఖిలపక్షం సిద్ధంగా ఉందన్నాడు. కాకాణి ఐరన్‌లెగ్ అని మంత్రిపదవి పొందిన తెల్లవారే వైసీపీలో మూడు ఎమ్మెల్యే, రెండు ఎంపీ వికెట్లు పడిపోయాయని చంద్రమోహన్‌రెడ్డి ఏద్దేవాచేశాడు. మరో ఎమ్మెల్యేని ఏకంగా జిల్లాలను దాటించేశాడని ఆరోపించాడు. ఆయన చేసిన తప్పు ఏమిటంటే కాకాణి లాంటి దుష్టశక్తి మంత్రి అయితే జిల్లా సర్వనాశనం అవుతుందని మీటింగ్‌పెట్టి ఆవేదన వ్యక్తంచేయడమేనన్నాడు. గోవర్ధన్‌రెడ్డి కారణంగా ఇక్కడేమో కంటైనర్ టెర్మినల్, అక్కడేమో వైసీపీ మూతపడిపోతుందని సోమిరెడ్డి అన్నాడు.

## ముందే అప్రమత్తమై ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు





**కోవూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి నిర్ధారణ కావడంతో ఎట్టకేలకు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తం కావడం జరిగింది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి ఆదేశాలు ఇవ్వడంతో అప్పటిదాకా నిద్రావస్థలో ఉన్న పశు సంవర్ధక శాఖ అధికారులు, పశు వైద్యులు, పశు సహాయకులు గుమ్మలదిబ్బ గ్రామం వైపుకు పరుగులు తీశారు. ఈ వ్యాధి లక్షణాలు కనబడిన వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని ప్రజలు భావిస్తున్నారు. ఏదైనా సమస్య వస్తే గానీ సంబంధిత శాఖల్లో చలనం రావడం లేదు. ముందుగా కోళ్ల రైతు వెంకటేశ్వర్లు కోడి ఈ వ్యాధి సోకి మృతిచెంది. ఆ వ్యక్తి నెల్లూరు పశు వైద్యశాలకు వెళ్లి దీనిని పోస్టుమార్టం చేయించిన తర్వాతనే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అప్పుడే పశు సంవర్ధక శాఖ దృష్టి సారించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు.

– ఆర్‌బీకేలపై అధికారుల తనిఖీలు ఎక్కడ

జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అందులో పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ, వ్యవసాయ శాఖకు సంబంధించిన ఉద్యోగులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వాస్తవంగా ఈ వ్యవసాయ అనుబంధ శాఖల ఉద్యోగులు వారి వారి పరిధిలో ఇటువంటి వ్యాధులు పశువులకు గానీ, కోళ్లకు గానీ , మేకలకు గానీ రాకుండా అప్రమత్తం చేయాల్సిన పరిస్థితి ఉన్నా అసలు ఈ ఆర్‌బీకేలపై సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ పూర్తిస్థాయిలో కొరవడింది. ఫలితంగా ఏమైనా సమస్య వచ్చినప్పుడు మాత్రమే జిల్లా యంత్రాంగం అప్రమత్తం అవుతంది తప్ప ముందుగా తగిన జాగ్రత్తలు చేపట్టిన దాఖలాలు లేవు. ఆర్‌బీకేలు కేవలం ఈ ఉద్యోగులతో బాతాకాని చేసే కార్యాలయాలుగా ఉంటున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఆర్‌బీకేలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బర్డ్ ఫ్లూ పట్ల అప్రమత్తత అవసరం

**కోవూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** జిల్లాలోని పొదలకూరు మండలం చాటగొట్ల గ్రామం, కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామాల్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకింది వాస్తవమేనని, దీని పట్ల ప్రజలు, కోళ్ల యాజమానులు అప్రమత్తంగా ఉండాలని వీబీఆర్ఐ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె. ప్రసూన అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో శనివారం జరుగుతున్న సర్వేలైన్స్ రాపిడ్ రెస్పాన్స్ టీములకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల్లో కొద్ది రోజుల పాటు కోళ్ల ఉత్పత్తి రాకపోకలను కట్టడి చేసేలా ప్రత్యేక బృందాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రెండు ప్రాంతాల పరిధిలో కనీసం మూడు రోజుల పాటు చికెన్ షాపులు మూసివేసేలా ఇప్పటికే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. బయట ప్రాంతాల నుంచి ఈ రెండు గ్రామాలకు కోళ్లను తీసుకురాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు సర్వేలైన్స్ బృందాలకు పలు సూచనలు చేశారు. ఈ



కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాగమణి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, పశు వైద్యులు డాక్టర్ ప్రీతి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. శిరీష, వీఏఏ సజ్జాద్, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణ సిద్ధంగా ఉండండి

నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త నెల్లూరునగరపాలక సంస్థ పరిధిలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కార్పొరేషన్‌లోని అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది సమన్వంతో ప్రణాళికాబద్ధంగా ప్రణాళిక ప్రక్రియను పూర్తిచేయాలని ఎలక్టొరల్ రిట్నరింగ్ అఫీసర్,కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు.కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక వసతులు కల్పించి,ప్రజలకు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల వద్ద పరిసర ప్రాంగణాల పారిశుధ్య నిర్వహణ పనుటు చేపట్టి ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను సూచించారు.ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు,సిబ్బంది తమకు కేటాయించిన విధు లను నిర్ధేశించిన స్థాయిలో నిర్వహించాలని కమి షనర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పనిచేస్తున్న ఇండోర్,అవుట్‌డోర్



అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.2.75 లక్షలతో రోడ్లకు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి శంఖుస్థాపన



కావలి రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త 2 కోట్ల 75 లక్షల రూపాయలతో కావలి రూరల్ మండలం పెద్దపవని క్రాస్ రోడ్డు నుండి సిరిపురం గ్రామం వరకు వేయనున్న సిమెంట్ రోడ్డుకు, సిరిపురం గ్రామం నుండి చలంచర్ల గ్రామం వరకు వేయనున్న తారురోడ్డుకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి శనివారం శంఖుస్థాపన చేశారు. జెసిబి నడిపి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. పెద్దపవని క్రాస్ రోడ్డు వద్ద నుండి సిరిపురం వరకు సిమెంట్ రోడ్డును వేయడం జరుగుతుందన్నారు. అలాగే సిరిపురం నుండి చలంచర్ల వరకు తారురోడ్డు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రోడ్లను 2 కోట్ల 75 లక్షల రూపాయలతో వేయడం జరుగుతుందన్నారు. ఇవే కాకుండా కావలి నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలో రోడ్లకు శంఖుస్థాపనలు చేసి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గంలో ఎన్నడూ లేని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికలలో సియం జగన్మోహన్‌రెడ్డికి అందరు అండగా వుండి మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, ఎంపిపి ఆలూరు కొండమ్మ, సర్పంచ్ రమేష్‌బాబు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, శ్రీశైలం ఆలయం బోర్డు సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కమతం బలరాం, చలంచర్ల, సిరిపురం, ఆర్‌సిపాళెం వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజధానే లేకుండా చేసిన ఘనుడు జగన్



**నెల్లూరు ఫిబ్రవరి 17, ప్రభాతవార్త-వైద్యం :** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధాని సిద్ధమన్నాడు, అధికారం చేపట్టిన తరువాత మూడు రాజధానులని డ్రామాలాడి, నేడు రాష్ట్రానికి రాజధానే లేకుండా చేసి, ఎన్నికలకు సిద్ధమంటున్న ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ ధ్వజమెత్తాడు. శనివారం నగరంలోని 51వ డివిజనులోని కపాడిపాళెంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రానికి వెళ్తే అక్కడి స్థానికులు ఎక్కడి నుంచి వచ్చారు. మీది రాజధాని ఏది అంటే మాకు రాజధాని లేదు అని చెప్పుకునే దిగజారుడుస్థాయికి ఈ రాష్ట్ర ప్రజలను జగన్ తీసుకొచ్చాడని అజీజ్ మండి పడ్డాడు. సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా తీస్తే తప్పెలా అవుతుందని, మీరు చేసిందే కదా వాళ్ళు చూపుతున్నాడన్నాడు. మరి అందులో మీకు ఉలికిపాటు ఎందుకని ఆయన అన్నాడు. తన రాజకీయ లబ్ధికోసం రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రయోజనాలని తాకట్టుపెట్టి, ఐదేళ్ళపాలనలో వైసీపీ చేసిన వైఫల్యాలపై ప్రజలు దృష్టి సారించకుండా ఉండేందుకు ఇంకెన్ని నాటకాలు ఆడుతాడనో అని ఆయన తెలిపాడు. సినిమా ప్రదర్శనను అడ్డుకున్న జగన్ ఐదేళ్ళ పాలనలో చెత్త పాలనపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను ఆపగలరాని ప్రశ్నించాడు. జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఖరాఖండిగా చెప్పాడు. ఈ కార్యక్రమంలో మీదూరి ప్రశాంత్‌కుమార్, కమతం ప్రశాంత్‌కుమార్, బాలా, కుమార్ మంగళం, జానా వాసు, ఎంబెటి సందేశ్, వాదనాల నరేష్:, బండి ప్రవీణ్‌కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శన అడ్డుకోవడం పిరికిపంద చర్య



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శన అడ్డుకోవడం పిరికిపంద చర్య అని కావలి టిడిపి నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ముసునూరు లోని టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, కిరణ్‌లు పాల్గొని మాట్లాడారు. విపక్షంలో వున్నప్పుడు రాజధాని ఏర్పాటుకు స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా జగన్‌రెడ్డి చెప్పారన్నారు. అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో హైడ్రామా ఆడింది వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. వేలాది మంది రైతుల్ని రోడ్డున పడేశారన్నారు. సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా చూపిస్తే తప్పు ఎలా అవుతుందని వారు ప్రశ్నించారు. మొన్నటి వరకు మూడు రాజధానులన్నారు. ఇప్పుడు ఉమ్మడి రాజధాని అంటున్నారన్నారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రయోజనాలను జగన్‌రెడ్డి తాకట్టుపెట్టారని దుయ్యబట్టారు. ఐదేళ్ళ పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందకు ఇంకెన్ని నాటకాలు జగన్‌రెడ్డి ఆడుతారని విమర్శించారు. సినిమాలో ఎవరిని కించపరిచే సన్నివేశాలు లేవన్నారు. కేవలం రాజధాని రైతుల ఆవేదన మాత్రమే చూపించే ప్రయత్నం చేశారన్నారు. ఈ సినిమాకు తాడేపల్లి ప్యాలెస్ వణికిపోతుందన్నారు. రాజధాని ఫైల్స్ సినిమా చూస్తే తనను ప్రజలు ఎక్కడ ఛీకొడతారోనని జగన్‌రెడ్డి బెంబేలెత్తిపోతున్నాడన్నారు. అందుకే ఇలా దిగజారుడు చర్యలకు దిగారన్నారు. సినీ ప్రదర్శనను అడ్డుకున్న జగన్‌రెడ్డి ఐదేళ్ళ తన చెత్త పాలనపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను అడ్డుకోగలరా అని వారు ప్రశ్నించారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా, ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికలలో జగన్‌రెడ్డి ఓడిపోవడం ముమ్మాటికి ఖాయమన్నారు. తెలుగుదేశం, జనసేన కూటమి గెలవడం తధ్యమన్నారు.

## గుర్తుతెలియన మృతదేహం లభ్యం



**దుత్తలూరు, ఫిబ్రవరి1, ప్రభాతవార్త :** దుత్తలూరు బీసీ కాలనీ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న సిఐ గిరిబాబు, ఎస్సై ఉమాశంకర్‌లు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మృతుడు షేక్. అవుల జిలాని(50), రోళ్ళు తయారు చేసే వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. జరిగిన ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

## చీకవోలులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ



**సైదాపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చీకవోలు గ్రామ పంచాయతీ పరిధిలో మండల టీడీపీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీపై గడపగడపకు వెళ్లి శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టా మోహన్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ పరిపాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఉపాధ్యక్షులు నలమారు వెంకటేశ్వరరెడ్డి, మండల యూనిట్ ఇన్‌ఛార్జీ తోట శ్రీనివాసులురెడ్డి, నాయకులు కొండూరు శంకర్‌రాజు, తాళ్లపాక పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు యూత్ క్లబ్‌చే ఓటు హక్కు అవగాహనా ర్యాలీ

**రాపూరు, ఫిబ్రవరి17ప్రభాతవార్త :** రాపూరు యూత్ క్లబ్ వారిచే శనివారం రాపూరులో ఓటు హక్కుపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. నెహ్రూయువ కేంద్రం వారి ఆధ్వర్యంలో రాపూరు క్లబ్ అధ్యక్షుడు నరికె శివకుమార్ సివికె జూనియర్ కళాశాల విద్యార్థులకుఅవగాహన నిర్వహించారు. ఓటు హక్కు అంటే ఎమిటి ఓటు హక్కు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరంరాపూరులో విద్యార్థులచే ఓటు హక్కు వినియోగించుకుందాం మంచి నాయకులను ఎన్నుకుందాం అంటూ ర్యాలీనిర్వహించారు. కళాశాల ప్రిన్స్‌పాల్ పద్మావతి సుధాకర్ ఆధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ఆధ్యాపకులు, నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ పరుశురామ్, విద్యార్ధులు పాల్గొన్నారు.

## 15 ఎకరాల సవక తోట దగ్ధం

సంగం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త సంగం మండలం పడమటిపాళెం పల్లిపాళెం గ్రామంలో 15 ఏకరాల సవక తోట విద్యుత్ షార్డు సర్క్యూట్‌తోదగ్ధమైంది. దగ్ధమైన సవకతోట వెంకటరమణయ్య, ఆదిశేషయ్య అనే వ్యక్తికి సంబందించినది. వెంటనే గమనించి రైతులు మంటలు అదుపులోకి వచ్చాయి. షుమారు 10 లక్షల రూపాయాలు నష్టం వాటిల్లిందని బాధితు వాపోయారు.

## గోటితో ఒలిచే తలంబ్రాలను మహిళలకు అప్పగించిన అమరా

కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త భద్రాచలంలో భద్రాది రాముడుకి సమర్పించే తలంబ్రాలకు సంబంధించిన వడ్లను కావలి వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో కమిటీ సభ్యులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా వాసవీ వనితా లెజండ్స్ అధ్యక్షురాలు ఇన్నమూరి శ్రీలత, వారి సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమరసతా సేవా ఫౌండేషన్ నెల్లూరు జిల్లా కన్వీనర్ కె.కార్తీక్, కావలి కన్వీనర్ మంగళగిరి వేణుగోపాలరావులు అమరా ఆధ్వర్యంలో వాసవీ వనితా లెజండ్స్‌కు తలంబ్రాల ఒడ్లు అందజేయడం జరిగిందన్నారు. గోటితో ఒడ్లను ఒలిచిన వాటిని తలంబ్రాలుగా ఉపయోగిస్తారన్నారు. ఒలిచిన పొట్టును తొట్టెలో కానీ దగ్ధం చేయాలని తెలిపారు. ఒడ్లు ఒలిచిన తర్వాత వచ్చిన తలంబ్రాలను శ్రీరామ నవమికి భద్రాచలంలో జరిగే కళ్యాణానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. కావలి పట్టణంలో వెంగాయగారిపాళెం వినాయక స్వామి గుడిలో, ముసునూరులోని దేవాలయంలో, కావలి పట్టణ ఉత్తరంపేట, దక్షిణంపేట రామాలయాలలో, బృందావనం వెంకటేశ్వరస్వామి ఆలయంలో తలంబ్రాలకు సంబంధించిన ఒడ్లు అందజేయడం జరిగిందని తెలిపారు.

## తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జెఎసి కావలి కన్వీనర్ శివకుమార్ డిమాండ్ చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద శనివారం ఉద్యమ శంఖారావం పేరుతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. వైసిపి పాలనలో ఉద్యోగులు విసిగి వేశారిపోతున్నారన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేయవద్దన్నారు. ఉద్యోగులకు ఐఆర్ 30 శాతం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో వున్న జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండ్ లీవులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఉద్యోగులందరికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరసన నినాదాలు చేశారు.

## యూనివర్సిటీలో రిజర్వేషన్లు కొనసాగించాలి



ఉలవపాడు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త : విశ్వవిద్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులలో రిజర్వేషన్లు రద్దు చేస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)ఇటీవల ఉత్వర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. మోహన్‌కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2001లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం బ్యాక్‌లాగ్ పోస్టులను జనరల్ పోస్టులకు కన్వర్ట్ చేయడానికి వీలులేదని, కానీ ఇటీవల ఆదే యూజీసీ బ్యాక్‌లాగ్ పోస్టులను జనరల్ కోటాకు కన్వర్ట్ చేస్తూ, రిజర్వేషన్లు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుందని, ఈ చర్య రాజ్యాంగ విరుద్ధ చర్యగా భావిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వంక్రమంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు చేస్తూ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతుందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

## యువతకు బంగారు భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యం



**నెల్లూరు ఫిబ్రవరి 17, ప్రభాతవార్త-వైద్యం :** యువత భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని, చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే అది సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ అల్లాబక్షు పేర్కొన్నాడు. శనివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో అల్లాబక్షు విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి యువత భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ జనసేనల కూటమితో ఓటును వేసి, శ్రీధర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే, ఐదేళ్లలో 20లక్షలమంది యువతకి ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. ఈ రాష్ట్రంలోని యువత మన రాష్ట్రంలో కంటే పక్క రాష్ట్రాల్లోనే ఎక్కువగా ఉన్నతచదువులు, ఉద్యోగాల కోసం వలస వెళుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశాడు. జగన్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజురీఎంబర్స్‌మెంట్ మొత్తాన్ని కళాశాలలకు కాకుండా తల్లిదండ్రుల ఖాతాలో వేస్తామని నమ్మబలికి, సమయానికి నిధులు విడుదల చేయకపోవడంతో, విద్యార్థులు సకాలంలో ఫీజులు చెల్లించలేకపోతున్నారని విమర్శించాడు. ఫీజురీఎంబర్స్‌మెంటు బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశాడు. రానున్న ఎన్నికల్లో యువతంతా కలిసికట్టుగా తొలిఓటును టీడీపీకి వేసి యువత, రాష్ట్ర భవిష్యత్తుని కాపాడుకోవాలని అల్లాబక్షు పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు వనజారెడ్డి, కాకుపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే కాకాణి .....శూన్యం అంటే సోమిరెడ్డి



**ముత్తుకూరు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త :** అభివృద్ధి అంటే వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అని, శూన్యం అంటే సోమరెడ్డి మండల మైనార్టీ నాయకులు మస్తాన్(అగ్ని)అన్నారు. నిన్నరాత్రి బ్రహ్మదేవం పంచాయతీలో బాబు షూరిటీ, భవిష్యత్తు గార్యంటీ కార్యక్రమాన్ని బ్రహ్మదేవం పంచాయతీలోని గిరిజన కాలనీలో గిరిజన కాలనీ వాసులను బలవంతంగా టిడిపిలోకి తీసుకుని వెళ్లి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరినట్లు ప్రచారం చేశారని, మమ్మల్ని పార్టీలోకి బలవంతంగా తీసుకుని వెళ్లి కండువాలు కప్పారని, మాకు ఇష్టంలేదని వారు అన్నారని తెలిపారు. వారందరితో మీడియా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. బ్రహ్మదేవం పంచాయతీలో ఏ యాప్‌టేషన్‌కు వెళ్లినా సరే శాసనసభ్యులుగా, మంత్రిగా అభివృద్ధి చేసిన ఘనత ఒక వైకాపాకే దక్కిందన్నారు. మంత్రిచేతులమీదుగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. తెలుగుదేశం హయాంలో గిరిజనకాలనీకి రోడ్డు కావాలని ఎన్నిసార్లు సోమిరెడ్డిని ప్రాధేయపడినా పట్టించుకోలేదన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఎమ్మెల్యేగా ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ కాలనీని పరిశీలించనప్పుడు, మేము ఊరిలోకి వెళ్లాలంటే వీధిలైట్లు, రోడ్లు సరిగా లేక ఇబ్బంది పడుతున్నామని వారి విజ్ఞప్తి చేయగా ప్రతిపక్షంలో ఉన్నా ఎన్‌ఆర్‌జిఎస్, పంచాయతీ నిధులు కలిపి మండల కన్వీనర్ సహకారంతో సిమెంట్ రోడ్డు వేశామన్నారు. ఎక్కడా వైకాపా నాయకులు ఆధరణ పొందుతారని, గ్రామాల్లో మిగితా రోడ్లు వేసేందుకు ముందుకు వెళితే జన్మభూమి కమిటీ నయకులు వచ్చి అడ్డుకున్నార న్నారు. అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుడిలాగా అధికారంలోకి రాగానే 18అడ్డరోడ్లును 33లక్షల రూపాయలతో చేసిన ఘనత మంత్రి కాకాణికే దక్కిందన్నారు. ఈ విషయం టిడిపి నాయకులకు కనిపించడంలేదా అని సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధిని ఓర్వలేకే పగటి వేషగాళ్లలాగా ఎప్పుడోవచ్చి అబద్దాల మాటలు చెప్పి టిడిపి నాయకులకు సరిసాటి అన్నారు. మరలా పార్టీలోకి నాసిన రవి, నిమ్మ శ్రీనివాసులు, రాచగిరి ప్రసాద్, నిమ్మ భూదేవమ్మ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. జగరబోయే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వస్తుందని, కాకాణి గోవర్ధన్‌రెడ్డి గెలుపు తథ్యమని, మళ్ళీ అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తామని అగ్ని అన్నారు. అనంతరం నలుబోలు చంగయ్య మాట్లాడుతూ మా గిరిజన కాలనీని, శాసనసభ్యులుగాను, కాకాణి గోవర్ధన్‌రెడ్డి అధికారంలో ఉన్నా, లేకపోయానా ఆయనను మర్చిపోమన్నారు. మా పంచాయతీలో స్కూల్లు, డ్రైన్లు, కాలువలు అభివృద్ధి చేసింది మంత్రి ఎవరైనా ఉన్నారంటే కాకాణి గోవర్ధన్‌రెడ్డే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎందోటి సుధాకర్, మాజీసర్పంచ్ కట్టా సుబ్రహ్మణ్యం, కోఆప్షన్ సభ్యులు జమీల్, మాజీ కోఆప్షన్ సభ్యులు బషీర్, ఎంపిటిసి హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ పాలనలోనే భారతదేశ అభివృద్ధి



**రాపూరు, ఫిబ్రవరి17ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలోనే భారతదేశం అభివృద్ధి చెందుతుందని భారతీయ జనతా పార్టీరాజంపేట పార్లమెంటు నాయకుడు తోట నగేష్ తెలిపారు. శనివారం ఆయనకు రాపూరు మండల బిజెపి ప్రధానకార్యదర్శి తిక్కమనేని వెంకటరత్నం నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నగేష్‌మాట్లాడుతూ బిజెపిలో ప్రధానమంత్రిగా దేశంలో ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నరేంద్ర మోడీప్రవేశ పెట్టి అమలు చేశారన్నారు. ఈ పథకాలపై పార్టీ నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. బిజెపి బలోపేతానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఒక సైనికుడులా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా అధికార ప్రతినిధి జయసింహా, మండల ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య, మండల కిసాన్‌మోర్చా ఆధ్యక్షుడు ఆదిరెడ్డి, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ప్రయాణికులకు ఇబ్బందులు కలిగేలా బస్సుల తరలింపు తగదు



**రాపూరు, ఫిబ్రవరి17ప్రభాతవార్త :** ప్రయాణికులకు ఇబ్బందులు కలిగేలా బస్సులు ముఖ్యమంత్రి సభల కోసం తరలింపు తగదని జనసేనవీరమహిళ కొండాపురం కస్తూరి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డి నిర్వహించే సిద్ధం సభకు రాపూరు నుండి పెద్ద సంఖ్యలో బస్సులు బయలు దేరుతుండగా జనసేన నాయకురాలు బస్టాండ్ వద్దకు చేరుకోని ప్రయాణికులకు బస్సులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, పైగా ప్రస్తుతం మాఘమాసం పెళ్ళిల్ల సీజన్ కావడంతో అనేక పనులతో పట్టణాలకు వెల్లాల్సి నప్రజలు బస్సులు లేక అల్లాడుతుంటే ఎన్నికల సభలకు ఇక్కడ నుండి బస్సులు ఎలా పంపుతారని ఆమె బస్సులను అడ్డుకోని ఆందోళన నిర్వహించారు. దీంతో పోలీసులు, ఆర్టీసి అధికారులు సంఘటనా స్థలానికి చేరుకోని ఆమెతో మాట్లాడి బస్సులు పంపివేశారు.

## పార్టీ వీడినందుకు నాపైన తప్పుడు కేసులు పెట్టారు : సూరా



**బుచ్చి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** వైసిలోఅధికారంలో ఉన్నప్పుడే నేను రెండు సంవత్సరాల క్రితం పార్టీని వీడి దూరంగా వచ్చేశానని వవ్వేరు బ్యాంకు ఛైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని టిడిపి కన్వీనర్ ఎం.వి శేషయ్య ఇంట్లో జరిగిన విలేఖర్ల సమావేశంలో సూరా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు నాకు చిన్నచిన్న మనస్పర్ధలు వచ్చి నేను పార్టీకి దూరమైపోతే. నన్ను ఒకటిన్నార సంవత్సరం నుండి దూరం పెట్టినట్లు ఎమ్మెల్యే చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అవినీతి ఆరోపణలు వున్నాయని అంటున్నారు. ప్రస్తుతం నువ్వు పెట్టిన వారే ఛైర్మన్‌గా ఉన్నారు విచారణ జరిపించుకోండి. ఎవ్వరు తిన్నదానికి నేను నష్టపరిహారం చెల్లించుకోవాల్సి వచ్చిందని తెలిపారు. వైసిపికి 2004 నుండి 2019 వరకు పార్టీకి ఎవ్వరు చేశారో అందరికి తెలుసునని అన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న నువ్వు నాపైన ఎస్‌సి ఎస్‌టి కేసులు పెట్టించడం ఎంత వరకు సమంజసమని అనా న్నరు. టంగుటూరు మల్లన్నకు నేను నెలరోజులలో డబ్బులు వస్తాయి ఇస్తామని అనుకున్నా. నువ్వు కేసు పెట్టించావు .నేను సంవత్సరం రోజులు గడువు తీసుకున్నా. ఇప్పుడు నువ్వు మల్లన్నకు మంచి చేసినట్లా చెడ్డ చేసినట్లా అని ఆయన ప్రశ్నించారు. మదుసూదన్‌రెడ్డికి 17.50 లక్షలు ఇవ్వాల్సింది వాస్తవం. వాళ్ల చేత బలవంతంగా కేసు పెట్టించావు. దారా రమణయ్య అమాయకుడు చేత లేనిపోని కేసు పెట్టించావు . అతను అమాయకుడు. నీకు సంబందించిన ప్రాంసరినోట్లు, చెక్కులు నాదగ్గర ఉన్నాయి. నేను నా రాజకీయం చేసుకుంటా. నీ రాజకీయం నువ్వు చేసుకో అని అన్నారు. భగవత్ గీతలో నువ్వు శ్లోకాలు చెప్పావు. ఖచ్చితంగా నెరవేరుతాయి. 60 రోజులలో శక్తి వంచన లేకుండా దినేష్‌రెడ్డి గెలుపుకోసం కృషి చేస్తా. మీరు పెట్టిన కేసులు గురించి నియోజకవర్గం స్థాయిలో సర్వే చేసుకో నాయకులు, ప్రజలు ఏమి మాట్లాడుకుంటున్నారు తెలుస్తుంది. అనంతరం టిడిపి అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య మాట్లాడుతు గోవర్ధన్‌రెడ్డి బిసిలను చిన న్న చూపు చూస్తున్నారని ఆయన మమ్మల్ని చులకనగా మాట్లాడడం సరికాదని హితవు పలికారు. మేము ఒకటి చెబితే ఆయన మరోకటి వారు మాట్లాడుతున్నారు. మీకు సంబందించిన పత్రిలో 4 కోట్లు అవినీతి అని వ్రాశారని మేము చెబితే వాళ్ళు మరోక విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. 4 కోట్లు అవినీతి జరిగిందని మేము చెప్పలేదు. అనంతరం కోవూరు నియోజవకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి హడావుడిగా శిలాఫలకాలు ప్రారంభిస్తున్నారు. ఆయన ఎందుకు ఇంత హడావుడి పడుతున్నారో అర్ధం కావడం లేదని అన్నారు. వాసవి నగర్‌లో డ్రైనేజి కాలువ పూడిక తీయినందు వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు, మానాన్న ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రెండు సార్లు పూడిక తీయించాం. వైసిపి హయాంలో ఒక్కసారిగా పూడిక తీయించలేదు. ప్రసన్నకుమార్‌రెడ్డి శిలాఫలాకాలు వేస్తున్నారు తప్ప పనులు జరగడం లేదని అన్నారు. పనికి ముందు శిలాఫలకాలు వేయడం, తరువాత వచ్చిన ప్రభుత్వాలు పనులు చేయడం జరుగుతుందని చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ భవనానికి శిలాఫలకం వేశారు. ఆ నిర్మాణాంలో చెట్టు మొలిచాయి తప్ప భవన నిర్మాణం జరలేదని ఆయన ఆరోపించారు. ప్రజలందరు ఎక్కడి వెళ్లినా నాకు పూర్తి స్థాయిలో స్వాగతిస్తున్నారు. తప్పకుండా టిడిపి అధికారంలోకి వస్తుంది ప్రజల సమస్యలన్ని తీరుస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య , బత్తల హరికృష్ణా ,వింజం మహేష్‌నాయుడు, కె.కిషోర్, ఖాదర్‌భాషా, తెలుగుదేశంనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌పీ బయోమెట్రిక్ అథెంటికేషన్ నమోదుకు గడువు ఈనెల 20 వరకు



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న బీసీ, ఓబీసీ, డీఎన్టీ అభ్యర్థులు ఉపకార వేతనం కోసం ఆయా కళాశాలల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్ఎస్పీ బయోమెట్రిక్ అథెంటికేషన్ ఈనెల 20వ తేదీ లోపల నమోదు చేసుకోవాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య కోరారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని బీసీ సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నమోదు చేయని పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ త్వరితగతిన బయోమెట్రిక్ అథెంటికేషన్ నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆధార్, ఆయా పాఠశాలల, కళాశాలల బ్యాంకు అకౌంట్ పుస్తకంతో పాటు అకౌంట్‌కు లింక్ అయిన ఉన్న ఫోన్ నెంబరుతో ఎన్ఎస్పీ బయోమెట్రిక్ అథెంటికేషన్ తప్పనిసరిగా 20వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్న తెలుసుకునేందుకు 9381326442 మొబైల్ నెంబరుకు సంప్రదించాలని ఆయన సూచించారు. పీఎం యశస్వికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న 33 దరఖాస్తులు నందు సవరణలు చేయాల్సి ఉంది. సదరు దరఖాస్తులు విద్యార్థులు తిరిగి సరిచేసుకొనుటకు వారి యొక్క లాగిన్‌కు పంపడమైందని పేర్కొన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లను సంప్రదించి దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ నందు 20వ తేదీ సాయంత్రం లోపు ఫార్వర్డ్ చేయాలని ఆదేశించారు. తిరస్కరించబడిన ముస్లిం మైనార్టీ విద్యార్థుల దరఖాస్తులు విద్యార్థి లాగిన్ నందు ఓపెన్ చేసి తిరస్కరించుటకు తెలియజేసిన కారణములు అనుగుణంగా సరిచేసుకొని సేవ్ అండ్ కంటిన్యూ బట్టన్ ద్వారా దరఖాస్తును ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు తిరిగి పంపాలన్నారు. సరికొత్త ఆదాయ ధృవీకరణ పత్రం సరిచూసుకోవాలని, ధృవీకరణలో విద్యార్థి పేరు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. కుల ధృవీకరణ పత్రం కనిపించే విధంగా అప్‌లోడ్ చేయాలని, విద్యార్థి పేరు ఉండాలని, బోనఫైడ్ ధృవీకరణ పత్రం అప్‌లోడ్ చేయాలని, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ధృవీకరణ పత్రాలను పరిశీలించి జిల్లా నోడల్ అధికారికి నిర్దేశించిన గడువులోపు పంపాలని ఆయన పేర్కొన్నారు.

## నియోజకవర్గ పరిస్థితిని హైకమాండ్‌కి వివరించడంలో నేతలు విఫలం

**వలేటివారిపాలెం ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితిని హైకమాండ్‌కి వివరించడంలో పలువురు వైసీపీ నేతలు విఫలమైనారని నెల్లూరు జిల్లా వ్యవసాయ సలహామండల సభ్యులు సీనియర్ నేత అనుమోలు లక్ష్మినరసింహం అన్నారు. శనివారం ఆయన వలేటివారిపాలెంలో పలువురు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా_డుతూ మహీధరరెడ్డికి కందుకూరు టికెట్ నిరాకరించడపై ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి గెలుపు సునాయసమైనప్పటికిని ఆయనకి టికెట్ నిరాకరించడంతో వైసీపీకి తీవ్ర నష్టం కలగనుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైనాట్ 175 నినాదంతో వైసీపీ అధిష్టానం గెలుపు గుర్రాలకి టికెట్ ఇస్తున్న నేపద్యంలో ఇక్కడ మహీధర్‌రెడ్డికి టికెట్ ఇవ్వకపోవడం దురదృష్టమన్నారు. ఇక్కడ గెలుపుకున్న అవకాశాలతోపాటు వాస్తవ పరిస్థితిని హైకమాండ్‌కి వివరించడంలో స్థానిక నాయకులు విఫలమయ్యారని ఆరోపించారు. తత్ఫలితంగా నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులుతోపాటు ప్రజలకు కొంతకాలంపాటు తీవ్రనష్టం కలగనుందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి నేతృత్వంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మండల పార్టీ కమిటీలు, అనుబంద కమిటీనాయకులు, పార్టీలోనూ ప్రభుత్వంలోనూ అనేక పదవులు అనుభవిస్తున్న న్నవారితో మహీదర్‌రెడ్డిద్వారా వివిద రకాలుగా లబ్దిపొందినవారంతా నోరుమెదపకపోవడం ఆయనకు ద్రోహం చేసినట్టేనని ఆయన ఆరోపించారు. వాస్తవానికి మహీధర్‌రెడ్డి నిత్యం ప్రజాసేవలో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం ఆయన చేస్తున్న కృషి వర్ణనాతీతమన్నారు. నియోజకవర్గంలో పోటీ అభ్యర్ధిని మార్చడంతో ఇటూ పార్టీకి, అటు ప్రజలకు రానున్న రోజుల్లో ఇబ్బంది కలగనుందని ఆయన వివరించారు. మీడియా ద్వారా గానీ, ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ నియోజకవర్గ పరిస్థితిలో మహీధర్‌రెడ్డి సరియైన అభ్యర్ధి అని హైకమాండ్‌కి వివరించి ఉంటే పలితం మరోలా ఉండేదని ఆయన తెలిపారు.

## రోడ్డు భద్రతపైన వాహనదారులకు అవగాహన



**సంగం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా సంగం చెక్‌పోస్టు సెంటర్‌లో కూడలి వద్ద వాహనదారులకు ఎస్ఐ నాగార్జునరెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ద్విచక్రవాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. అతి వేగం అత్యంత ప్రమాదకరం అని హెచ్చరించారు. ప్రజలు రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యాలకు చేరాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## సరుకుల పంపిణీ సక్రమంగా చేయకపోవడంతో రేషన్ వాహనాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

**బిట్రగుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని కొత్తూరు గ్రామంలో రేషన్ సరుకులు గత ఆరు నెలల నుండి సక్రమంగా పంపిణీ జరగకపోవడంతో శనివారం గ్రామస్తులు ఎండియు వాహనాన్ని అడ్డుకున్నారు. గ్రామంలో సంబంధిత డీలర్ నిత్యావసర వస్తువులు ఎండియు ఆపరేటర్‌కు సక్రమంగా అందించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొనింది. దీనిపై గ్రామస్తులు మండల అధికారుల నుండి సియంవో కార్యాలయం వరకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో వారు ఆగ్రహం చెందుతున్నారు. గత ఆరు నెలల నుండి గ్రామస్తులు నిత్యావసర సరుకుల కోసం వివిధ గ్రామాలలో తిరుగుతున్న ఎండియు వాహనాల వద్దకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ఎండియు ఆపరేటర్‌ని గ్రామస్తులు అడగగా తాను పంపిణీ చేసే దానికి డీలర్ నిత్యావసర వస్తువులు తనకు అందుబాటులో ఇవ్వడం లేదన్నారు. దీనివల్ల వినియోగదారులకు వాహనం ద్వారా ఇంటింటికి చేర్చలేకపోతున్నామని తెలిపారు. తక్షణమే పంపిణీ సక్రమంగా జరిగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. గ్రామంలో 240 మంది లబ్దిదారులకు సరుకులు ఇవ్వాల్సి వుండగా చిట్టచివరి రోజున వచ్చి కొద్దిమందికే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారని దీంతో తనను నిలదీస్తున్నారని ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి వుంది.

## కొండబిట్రగుంటలో 19న నూతన అన్నదాన సత్రం భవనాలు ప్రారంభం

**బిట్రగుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి దిగువ భాగాన సుమారు కోటి రూపాయలతో స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన అన్నదాన సత్రాన్ని, కార్యనిర్వహణాధికారి కార్యాలయ భవనాన్ని ఈ నెల 19వ తేదిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిచే ప్రారంభిస్తున్నట్లు అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ బచ్చు కృష్ణకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు హాజరుకానున్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి దేవస్థానంలో ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమానికి వసతులు లేకపోవడంతో అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్‌ని స్థానిక శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో రాధాకృష్ణలు సంప్రదించగా ట్రస్ట్ పేరుతో కోటి రూపాయలతో అన్నదాన సత్రం, ఇవో కార్యాలయ భవనాన్ని నిర్మించడం జరిగింది. దీంతో ఇకపై అన్నదాన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక సౌకర్యాలు భవనాలలో కల్పించారు.

## కొండబిట్రగుంటలో అధిక సంఖ్యలో భక్తులు



**బిట్రగుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్ర, శనివారాలలో అధిక సంఖ్యలో సుదూర ప్రాంతాల నుండి భక్తులు దైవదర్శనానికి విచ్చేశారు. ఈ ఏడాది కొత్తగా రథసప్తమిని పురస్కరించుకుని సూర్య, చంద్రప్రభ వాహనాలలో దేవదేవుడిని ఊరేగించడం, శనివారం జరిగిన ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణకు విశేషంగా భక్తులు హాజరయ్యారు. దేవస్థాన ఇవో అరవ రాధాకృష్ణ భక్తులకు తీర్ధప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

## కోవూరుత తాలూకా కార్యాలయంలో ఉద్యోగస్తుల ర్యాలీ



**కోవూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** రాష్ట్ర ఎన్జీవో సంఘం పిలుపుమేరకు శనివారం ఏపీ ఎన్జీవో తాలూకా యూనిట్ కార్యాలయం నుంచి కోవూరు తహసీల్దార్ కార్యాలయం వరకు ఎన్జీవోలు ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోవూరు తాలూకా ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్‌కుమార్, కోటేష్‌లు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని మార్చుకుని ఎన్జీవోల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. లేనియెడల తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామన్నారు. ఈ నెల 27వ తేది ఛలో విజయవాడ కార్యక్రమానికి భారీగా ఎన్జీవోలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు తాలూకా పరిధిలోని అసోసియేషన్ నేతలు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

## వెంకయ్య మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం గౌరవరం వైసిపి నాయకులు తిరుమలశెట్టి వెంకయ్య గుండెపోటుతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకుని శనివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి వెంకయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవరం వైసిపి నాయకులు శ్రీధర్‌రెడ్డి, దేవరపల్లి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ప్రధానం



**కోవూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఎంతో విలువైనదని దీనిపై యువత పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని నెల్లూరు యువజన కేంద్రం అధికారి మహేంద్రరెడ్డి తెలిపారు. కోవూరులోని వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నెహ్రూ యువకేంద్రం కళాశాల ఎన్ఎ స్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఓటు విలువపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో మన మంచిని కోరే అభివృద్ధి పథంలో ముందుకు సాగే వారికి ఓటు వేసి తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీ ప్రసూన మాట్లాడుతూ ఇప్పటికే తమ కళాశాలలో ఇటువంటి అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మధుసూదన్‌రావు, అధ్యాపకులు ఉన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బీహార్ వాసి మృతి

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** ఎన్టీఆర్ నగర్ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీహార్ రాష్ట్రానికి చెందిన లుకమాన్(42) దుర్మరణం పాలయ్యాడు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన సమాచారం మేరకు. బీహార్ రాష్ట్రానికి చెందిన లుకమాన్, ఆశిష్, ఆకాష్‌లు 45వ నెంబరు జాతీయ రహదారిపై మెయింటెనెన్స్ పనులు నిర్వహించే సంస్థలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ నగర్ సమీపంలో జాతీయ రహదారి డివైడర్లపై ఉన్న పిచ్చి మొక్కలు చెత్తాచెదారాలను తొలగించేందుకు ట్రాక్టర్‌ను తీసుకొచ్చి పనులు చేయిస్తున్నారు. ఇదే సమయంలో చెన్నై నుండి నాగాలాండ్ వైపు వెళ్తున్న భారీ ట్రక్కు ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ తిరగబడటంతో దాని కింద పడి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. లుకమాన్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన సమాచారం అందుకున్న ఎస్సై రమ్య సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేసి కేసు దర్యాప్తు చేపట్టారు.

## టీడీపీలో చేరిన అంకయ్య, అశోక్‌లు



**నెల్లూరు ఫిబ్రవరి 17, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సౌత్‌మోపూరు గ్రామానికి చెందిన అంకయ్య వారి మిత్రులు, 38వ డివిజనుకు చెందిన కమతం అశోక్‌లు శనివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలను వారు గజమాలలతో సత్కరించారు. అనంతరం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ఇప్పటికే బలంగా రూరల్‌లో ఉందని, టీడీపీ జనసేనల కూటమితో మరింత బలోపేతంగా అవుతోందన్నాడు. చరిత్ర చూడని, చరిత్ర సృష్టించే మెజార్టీతో రూరల్‌లో తెలుగుదేశం పార్టీ జనసేనల కూటమి విజయఢంకా మోగించనుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాబక్షు, శెట్టిపల్లి అనిల్, రియాజ్, బషీర్, కేశవులుచౌదరి, విష్ణుప్రియ, మదార్, మాదవ్, పముజుల ప్రదీప్, రాపూరు చంద్రశేఖర్, టి వెంకటేష్, రాపూరు తిరుపతయ్య, హనుమంతు, ఆది, సునీల్, చైతన్య, అవినాష్, ప్రసన్న, హరీష్, వినోద్, మల్లి, నందిమండలం భానుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కూడా సహకరించాలి

**కోవూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ వ్యాధి మరింత ప్రబలకుండా ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని జెడ్పీ సీఈవో కన్నమనాయుడు తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక రైతుభరోసా కేంద్రంలో శనివారం ఆయన పశు సంవర్ధక శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గుమ్మలదిబ్బ , చెర్లో సంఘం గ్రామాల్లో ఇప్పటికే ఈ రాపిడ్ బృందాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది సర్వేలు కూడా చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి ఈ వ్యాధి సోకిన కోళ్లను భూమిలో పాతి పెట్టేందుకు సహకరించాలన్నారు. అదేవిధంగా మృతిచెందిన కోళ్లను చేపల గుంటలో వేసే ప్రక్రియకు ఫుల్‌స్టాప్ పెట్టాలన్నారు. ఈ బర్డ్ ఫ్లూ వ్యాధితో ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే సంబంధిత గ్రామాల్లోని ఆర్‌బీకేలలో సమాచారం ఇవ్వాలన్నారు. రాపిడ్ రెస్పాన్స్ టీములకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాధి అదుపులో ఉందని, ఎవరికైనా దీనిపై అనుమానం కలిగితే 1962 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, డాక్టర్ శిరీష, వీఏఏ సజ్జాద్, పశు సహాయకులు ఉన్నారు.

## టీడీపీ జనసేనల కూటమిదే అధికారం



**నెల్లూరు ఫిబ్రవరి 17, ప్రభాతవార్త -వైద్యం :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ జనసేనల కూటమిలే అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి ధీమా వ్యక్తంచేశారు. శనివారం రమాదేవి 40వ డివిజను అధ్యక్షుడు గండవరం నాని నిర్వహించిన బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో ఏ డివిజన్‌కి వెళ్ళినా టీడీపీకి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. నారాయణ మంత్రిగా ఉన్న హయాంలో నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చెపట్టారని ప్రజలు చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మరలా అలాంటి అభివృద్ధి, మా జీవితాల మారాలంటే నారాయణని ఎమ్మెల్యేగా గెలిపిస్తామని స్థానికులే అంటుండడం చాలా ఆనందంగా ఉందని రమాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి విజయలక్ష్మి, రాజేశ్వరి, తుమ్మల కృష్ణ, వేము అమ్మణ్ణి, గండవరం హనుమ, ఈశ్వర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులుగా వల్లెపు



**కావలి రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** వడ్డెర పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులుగా కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వల్లెపు బాలకోటేశ్వరరావును నియమించినట్లు ఈ సమితి రాష్ట్ర అధ్యక్షులు దేవెళ్ళ వెంకట్ తెలిపారు. గుంటూరులోని అరండల్‌పేటలో రాష్ట్ర బిసి వడ్డెర పరిరక్షణ సమితి సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో వల్లెపు బాలకోటేశ్వరరావును నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు వల్లెపు బాలకోటేశ్వరరావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వెంకట్‌కు, కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పర్యటించి అందరిని ఒకే వేదికపైకి తీసుకువస్తానని తెలిపారు. వడ్డెరులపై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వారికి అండగా వుంటానని తెలిపారు. రాష్ట్రంలోని వడ్డెర ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ నెల 25వ తేది ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లాలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగు వడ్డెర యువగర్జన మహాసభలో జిల్లాలోని వడ్డెర నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి జీవితకాలం రుణపడి ఉంటా



**అనుమసముద్రంపేట ,ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావం నుంచి సామాన్య కార్యకర్తగా పనిచేస్తూ అనుమసముద్రం పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యునిగా గెలిచి 2013 నుంచి 2018వరకు ఉపసర్పంచ్‌గా , 2017నుంచి 2023 వరకు వైసిపిమండల యూత్ ప్రెసిడెంట్‌గా , 2021లో రెండవసారి వార్డు సభ్యునిగా , 2022లో జిల్లా వక్ఫ్‌బోర్డ్ వైస్‌ప్రెసిడెంట్‌గా తనవంతు పార్టీకోసం పనిచేయడం చాలా సంతోషంగా ఉందని వైసిపి రాష్ట్ర మైనార్టీ విభాగ కార్యదర్శి షేక్ షౌకత్ అలీ పేర్కొన్నారు. గత సంవత్సరంలో హర్‌దిల్‌మే వైఎస్ఆర్ హమ్ సబ్‌జగన్‌కే సాత్ అనే కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు విజఖాదర్‌బాషా సూచనలతో ఆత్మకూరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి మసీదును సందర్శించి అక్కడి వాస్తవ పరిస్థితులను రాష్ట్ర అధ్యక్షులకు తెలియజేయడం సంతృప్తి నిచ్చిందన్నారు. అందుకు రాష్ట్ర అధ్యక్షుల నుండి ప్రశంసా పత్రం కూడా అందుకున్నానన్నారు. తనకు రాష్ట్ర కమిటీ అవకాశం కల్పించేందుకు ప్రతిపాదించి పూర్తి సహాయ సహకారాలు అందించిన శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు , మన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని మళ్ళీ శాసనసభ్యునిగా గెలిపించుకునేందుకు తనవంతు కృషిచేస్తానని మీడియా ముఖంగా తెలిపారు. 2024 లో రాష్ట్రంలో అత్యధిక సిట్లలో వైసిపి విజయ దుందుభి మ్రోగిస్తుందన్నారు. మరో రెండు నెలల తర్వాత ప్రతిపక్షాలు గల్లంతయ్యే అవకాశం ఉందన్నారు. తనకు రాష్ట్ర స్థాయిలో మైనార్టీల పరంగా రాష్ట్ర మైనార్టీ విభాగంలో అవకాశం కల్పించిన పెద్దలందరికి మరో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మెర్సీ ఆఫ్ యూనివర్స్ ట్రస్టు సేవలను అభినందించిన జింకారెడ్డి శేఖర్

నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త మానవసేవే మాధవసేవ అని ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారులు కోర్టు న్యాయమూర్తి జింకారెడ్డి శేఖర్ అన్నారు.శనివారం నెల్లూరులోని పరివార్ ప్యారడైజ్ మండపంలో జరిగిన మెర్సీ ఆఫ్ యూనివర్స్ ట్రస్టు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.దాతృత్వం చాలా గొప్పదని,ట్రస్ట్‌వ్యవస్థాపకుడైన చెన్నై వాస్తవ్యులు షాహీముర్‌రెహ్మాన్ కరోనా విపత్తు సమయంలో ప్రజలకు వ్యక్తిగతంగా సేవలు అందించడం సరిపోదనే ఉద్దేశంతో ట్రస్టును ఏర్పాటు చేసి నెల్లూరు కేంద్రంగా సేవలు అందించడం అభినందనీయంగా కొనియాడారు.ప్రజల విద్య,వైద్యంకు ట్రస్టు సహకరిస్తే వారి అభ్యున్నతికి పునాది వేసిన వారు అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో విడవలూరు మండల డిప్యూటీ తహశీల్దార్ అజీజుల్లాఖాన్,ట్రస్ట్‌సభ్యులు ఫైజూర్‌రెహామాన్,మొహమద్ రియాజ్,న్యాయవాది షాజహాన్,వైద్యుడు సందీప్, సామాజిక కార్యకర్తలు మొహ్మద్‌అక్మల్,మైనుద్దీన్,.ఆరీఫ్,సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

**నెల్లూరు ఫిబ్రవరి 17, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని డిఆర్‌డిఏ సబ్‌స్టేషన్ పరిధిలోని గాంధీబొమ్మ కూడలి సమీపంలో ఉన్న సండేమార్కెట్, పొగతోట, ట్రంక్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ తీగలపై చెట్లకొమ్మలు ఉన్న కారణంగా, వాటిని తొలగించేందుకు ఆదివారం ఉదయం 8గంటల 30నిమిషాల నుండి ఉదయం 11 గంటల 30నిమిషాల వరకు విద్యుత్ సరఫరాని నిలిపివేస్తున్నట్లు, నెల్లూరు టౌన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏ సోమశేఖర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపాడు.

## అబ్దుల్‌అజీజ్‌ని కలిసిన శ్రీధర్‌రెడ్డి కుటుంబసభ్యులు



**నెల్లూరు ఫిబ్రవరి 17, ప్రభాత వార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌ని నగరంలోని హరనాథపురంలో ఉన్న అజీజ్ నివాసంలో, శనివారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు లక్ష్మిహైందవి, సాయివైష్ణవిలు హరనాథపురంలో ప్రచారంలో భాగంగా అజీజ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి



**గుమ్మలదిబ్బ( కోవూరు,) ఫిబ్రవరి 17 ప్రభాత వార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన విషయం విధితమే. ఈ మేరకు గత రెండు రోజులుగా ఈ గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని సర్పంచ్ వై. విజయ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కూడా చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్తకుండీలు ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా ఈ వ్యాధి సోకిన కోళ్లను స్వచ్ఛందంగా కోళ్ల యాజమానులు అందిస్తే వాటిని ప్రత్యేక గొయ్యి ఏర్పాటు చేసి అందులో పూడ్చివేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## 6 గంటల పాటు నేడు విద్యుత్ కోత



**కోవూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 9 నుంచి 2 గంటల వరకు కోవూరులోని 132 కేవీ లైన్ వర్క్ కార్యక్రమాలు చేపడుతు న్న దృష్ట్యా వివిధ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డీఈ సతీష్ తెలిపారు. ప్రజలు పై సమయాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, దీనిని గమనించాలని ఈ సందర్భంగా ఆయ న సూచించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కోవూరు ట్రాన్స్‌కో పరిధిలోని కోవూరుమ డలంపాంతంలో 6 గంటలపాటు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించుకుందాం !



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావ్య కృష్ణారెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించు కుందామని పిఎబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎబియం సంస్థల అధినేత జి.డి.డి. దివాకర్ పిలుపునిచ్చారు. శనివారం కావ్య కృష్ణారెడ్డి టిడిపి నేతలతో జి.డి.డి.దివాకర్ నివాసానికి వెళ్లారు. ఆయన స్వాగతం పలికి కావ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడారు. కావ్య కృష్ణారెడ్డి గెలుపు కోసం తాను ఉపవాసం చేస్తున్నానన్నారు. దేవుడ్ని ప్రార్థిస్తున్నానని ఆయన విజయం సాధించే వరకు ఉపవాసం కొనసాగుతుందని తెలిపారు. కావ్య కృష్ణారెడ్డిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జి.డి.డి.దివాకర్ హెచ్చరికలు చేశారు. కావ్య కృష్ణారెడ్డి విజయం కోసం పాస్టర్లు ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ.కె.మూర్తిబాబు, జె.యం.ఫ్రాంక్లిన్, పాస్టర్ల ప్రెసిడెంట్ ఏసుబాబు, పాస్టర్స్ కన్వీనర్ పాడేటి థామస్, ఒంగోలు జగన్, డేవిడ్‌సన్, రెవ.జయపాల్, అడ్వకేట్ శివప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, మోడరన్ స్టోర్స్ నరసింహారావు, టిడిపి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు,తటవర్తి వాసు తదితర నేతలు పాల్గొన్నారు. కావ్య నివాసానికి విచ్చేసిన జి.డి.డి.దివాకర్... తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి నివాసానికి పిఎబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎబియం సంస్థల అధినేత జి.డి.డి.దివాకర్, పలువురు పాస్టర్లు, అభిమానులతో వెళ్లారు. జి.డి.డి.దివాకర్‌కు కావ్య కృష్ణారెడ్డి భారీ స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం టిడిపి కార్యాలయాన్ని, సమావేశ మందిరాన్ని, ఉచిత భోజన క్యాంటిన్‌ను జి.డి.డి.దివాకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టీఫెన్, పాస్టర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. కావ్య కృష్ణారెడ్డి, దివాకర్‌లు ఆలింగనం చేసుకున్నారు. వారిరువురిని ఘనంగా సత్కరించారు.

## సమయపాలించని సచివాలయాలు ; పట్టించుకోని అధికారులు.




**కలిగిరి,పిబ్రవరి17,ప్రభాతవార్త;** ప్రభుత్వం ప్రతిష్టాత్మకరంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు సక్రమంగా పనిచేయడం లేదనే అపవాదులు మూట గట్టుకుంటు న్నాయి.సచి వాలయ శిబ్బందిపై అధికారుల పర్యవేషణ లేకపోవడంతో సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడ ంలేదనే అపవాదులు మూటగట్టుకుంటు న్నారు.దీనికి తోడు వచ్చిన వారుకూడా సక్రమంగా డ్యూటీసమయంలో కార్యాల యాల్లో ఉండకుండా ఏచెట్లకిందనే పోన్లలో సొంతపనులు చక్కబెట్టుకుంటు న్నారనే విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో కలిగిరి మండలంలోని వెలగపాడు సచివాలయం కలిగిరికి కూత వేటు దూరంలో ఉన్నా అక్కడ పనిచేసే సచివాలయ ఉద్యోగులుమాత్రంపూర్తిస్తాయిలో కార్యాలయంలో అందుబాటులో ఉండరనే విమర్శలు వస్తున్నాయి. దానికి తోడు ఉదయం 10గంటలో దాటినా సచివాలయం తలుపులు తీయక పోవడంతో వివిధపనులపై వచ్చిన ప్రజలు, రైతులు కార్యాలయానికి వచ్చి వెనుతిరిగి పోతున్నారు.ఇదేవిషయమై ప్రభాతవారం వెలగపాడు సచివాలయానికివెళ్లగా అక్కడ తలుపులకు తాళాలువేలాడుతున్నాయి.పోటోలు తీయడంతో చెట్లకింద పోనులో చిట్‌చాట్ చేస్తున్న సచివాలయ హెల్త్ అసిస్టెంట్ పోటోలు తీయడానికి మీకు పర్మిషన్ ఉందాఅంటూ విలేఖరిపైనే దౌర్జన్యానికి దిగినంతపనిచేసిందంటే సచివాల ఉద్యోగులు పనితీరు ఎలాుందో అర్దం చేసుకోవచ్చు ఇలాంటి సచివాలయాలపై ఉన్నతాదికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అట్టుడికిన ఉద్యమ శంఖారావం

**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త** రాష్ట్రప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయు కార్మిక,పెన్షనర్ల ,కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల చేస్తున్న నిరసన 4వ రోజులో భాగంగా కార్యక్రమాన్ని రాష్ట్ర జేఏసి డిప్యూటీ సెక్రటరీ జనరల్ ,ఏపీఎన్‌జీజీఓస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కెవీ శివారెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరిని,ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం వలన అదేవిధంగా ఉద్యోగులుగా మేము ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోర్కెలు కోరడంలేదని,ఉద్యోగులుగా మాకు రావాల్సిన న్యాయమైనవి ప్రభుత్వం దగ్గర దాచుకున్న జీపీఎఫ్,పీజీజీఎల్ డబ్బులు,11వ పీఆర్‌సీ పెండింగ్ బకాయిలు అయిన డీఏ,డీఆర్‌లు,3సంవత్సరాలుగా ఆగిపోయాయని,3సరెండర్ లీవ్‌లు డబ్బులు,మెడికల్ రీ ఇంబర్స్మెంట్ డబ్బులు,అదేవిధంగా పెన్షనర్లకు అదనంగా గతంలో ఇస్తున్న అదనపు క్వాంటమ్ 75సంవత్సరాలకు 15శాతం ఇవ్వాలని,ముఖ్యమంత్రి 2019లో ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలైన సీపీఎస్ ఉద్యోగులను,ఓపీఎస్ ఉద్యోగులుగా చేస్తానున్నాయని,కానీ దానిమీద ఇప్పటికి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని,అదేవిధంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి 21ఆగస్టు 2023వ తేదీన మారాష్ట్ర మహాసభలో మాటిచ్చారని,కానీ ఇంతవరకు రెగ్యులరైజ్ విషయంలో ఎలాంటి పురోగతి కనిపించడంలేదని,ముఖ్యమంత్రి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాల పెంపెచేసి వారికి కూడా కాంట్రాక్టు ఉద్యోగులగా చేయాలని,ఇప్పటికే 12వ ఆర్సీ కమిషన్‌ను నియమించి నెలలు గడుస్తున్నా సెక్రటేరియట్ నందు కమిషనర్‌కి సిబ్బందకి తగిన సౌకర్యాలు కల్పించలేదని,ఇప్పుడున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులకు12వ పీఆర్‌సికి సంబంధించి ఫిట్మెంట్ ఇచ్చేలోపు ఐఆర్ 30శాతం వెంటనే ప్రకటించాలని,ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం నగర అధ్యక్షులు చిలకా రామకృష్ణారెడ్డి,దేగల మార్కండేయులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ కన్వీనర్ మన్నేపల్లి పెంచలరావుతోపాటు జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు,అసిసియేట్ అధ్యక్షులు ఆంజేయవర్మ,ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ,టీచర్స్,సంఘం నాయకులు సురేంద్రరెడ్డి,పిచ్చిబాబు,రమణారెడ్డి,పెన్షనర్లు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరుపై బిజెపి నేతల సమీక్షా సమావేశం



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** కావలి పట్టణ నమస్కార్ సమావేశ మందిరంలో శనివారం బిజెపి కావలి నియోజకవర్గ కన్వీనర్ సి.వి.సి.సత్యం, ప్రజాపోరు జిల్లా బి.మాల్యాద్రిల ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఈ నెల 22వ తేది జరుగు సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. కావలి నియోజకవర్గంలో ప్రజాపోరుపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు, ప్రజాపోరు కన్వీనర్ వింతా రంగారెడ్డి, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కావలి రూరల్ మండల అధ్యక్షులు యం.వెంకటేశ్వర్లు, బోగోలు మండల అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు యాదవ్, అల్లూరు మండల అధ్యక్షులు కన్యాపూరి శ్రీనివాసులు, ప్రజాపోరు కోకన్వీనర్ నవీన్, పూనూరు మాధవిరెడ్డి, మండల పదాధికారులు, వివిధ మోర్చల పదాధికారులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జెడ్పీ సీఈవోను అభినందించిన ఎంపీడీవో

**కోవూరు, ఫిబ్రవరి 17 ప్రభా తవార్త :** జిల్లా పరి షత్ సీఈ వోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కె. కన్నమనాయుడు తొలిసారిగా కోవూరు మం డల పరిషత్ కార్యాలయానికి శని వారం రావ డంతో ఆయనను ఎంపీడీవో శ్రీ రామాంజ నే యులు పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినంది చారు. ఈ సందర్భం గా మండలంలో జరుగు తున్న అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలపై ప్ర త్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, తదితరులు ఉన్నారు.



## పాటల సీడీని విడుదల చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు ఫిబ్రవరి 17, ప్రభాతవార్త- వైద్యం** పినాకిని యూత్‌వెల్ఫేర్ అధ్యక్షు డు, గేయ రచయిత మురళీమో హ న్‌రాజు రచించిన తలవంచని యోధు డా-అమరావతికి ఆధ్యుడా అనే పాటను, శనివారం నగరంలో కేవిఆర్ పెట్రోల్‌బంకు సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సీడీని ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మురళీమోహన్ లోకేష్ కోసం గరళంపై యువగళం, టిఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల చంద్రశేఖర్ కోసం తెలంగాణ తెచ్చినవ్ ప్రతిపల్లె మెచ్చినవ్, జయహో బీసీ సందర్భంగా ఆదిగదిగో బీసీ రాజ్యం పాటలను రాశాడన్నాడు. ఈ రోజు అమరావతికి ఆధ్యుడైన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఉద్దేశించి చాలామంచి పాటను రాశాడని కొనియా డాడు. ఈ పాట ప్రజల్లోకి వెళ్ళి మంచి ప్రజాదరణ పొందాలని ఆయన ఆకాంక్షించాడు. అనంతరం మురళీ మోహన్‌ని ఘనంగా సత్కరించాడు. షేక్ షంషుద్దీన్, పాండు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే ధ్యేయం

**నెల్లూరు ఫిబ్రవరి 17, ప్రభాతవార్త–వైద్యం** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తుందని అందులో ఎలాంటి అతిశ యోక్తిలేదని, అందుకు గత టీడీపీ హయాంలో నగరంలో నేను చేసిన అభివృద్ధే అందుకు నిదర్శమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. శనివారం నగరంలోని గోమతినగర్ క్యాంపు కార్యాలయంలో నారాయణ టీడీపీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతికార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నాడు. బాబుష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ, ఓటర్ల జాబితాలపై కీలకమైన అంశాలను వివరించా డు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి వీలైనంత కృషి చేయాలన్నాడు. గత ఐదేళ్ళ వైసీపీ ఏమి అభివృద్ధి చేయలేదని అంశాలను ప్రజలకు విరించాలన్నాడు. ప్రజాసంక్షేమాన్ని వైసీపీ నిర్వీర్యం చేసిన సంగతిని వారికి తెలియచేయాలన్నాడు. టీడీపీ అధికారంలోకి రాగానే ఆగిపోయిఉన్న పను లన్నీ పూర్తిచేయడంతోపాటు నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలకు తెలియచేయమని నారాయణ చెప్పాడు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, అంచూరి శ్రీనివాసులునాయుడు, పొత్తూరి శైలజ తదితరులు పాల్గొన్నారు.



## ఈసారి నన్ను గెలిపించండి- సోమిరెడ్డి విజ్ఞప్తి

**మనుబోలు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** 2024 ఎన్నికల్లో నన్ను గెలిపించాలని మాజీ వ్యవసాయమంత్రి వర్యులు, రాష్ట్ర టీడీపీ బ్యాలెట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వేడుకున్నారు. మండలంలోని బండేపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా ఆ గ్రామ దేవాలయం వద్ద కార్యకర్తలు, నాయకులు మధ్యలో నిర్వహించిన చిన్న బహిరంగ సభలో ప్రసంగించారు. ఈసారి ఎన్నికల్లో తాను ఓడిపోతే తలెత్తుకోలేని పరిస్థితి అని విజ్ఞప్తి చేశారు. తనకు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ వెళ్లినా, అమెరికా, మలేషియా, సింగపూర్ వెళ్లినా అనేక మంది తనతో సెల్ఫీలు దిగుతారని గుర్తు చేస్తూ.. జిల్లాలో క్వార్ట్జ్, సిలికా, నీళ్ల అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్నానని, ఎన్నికల సమయంలో మాత్రం తాను ఓడిపోవడం పై విచారం వ్యక్తం చేస్తూ 2024 ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. అయితే ఈసారి తెలుగుదేశం పార్టీకి 1994లో ట్రెండ్ కనిపిస్తుందని, ఊర్లకు ఊర్లు టీడీపీలో చేరుతున్నాయని తెలిపారు. మీ కూడా ఈసారి వివిధ ప్రాంతాల్లో ఉన్న బంధువులు, స్నేహితులకు సమాచారం ఇచ్చి ఎన్నికల సమయంలో పిలిపించుకుని తనకు ఓట్లు వేయించాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తనను తిడుతూ అసభ్యపదజాలం వాడటం తాగుబోతులు కూడా మాట్లాడరని విమర్శించారు. నేను ఫేక్ లీడర్‌ను అంటూ కాకాణి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. నకిలీ మద్యం, నకిలీ పత్రాలు, నకిలీ సర్టిఫికేట్ సృష్టికర్త కాకాణి అని ఎద్దేవ చేశారు. బండేపల్లి లింకు కాలువను ఆపేసిన పెద్దమనిషి కాకాణి అని అభివర్ణించారు. బండేపల్లి అంటే తనకు కంఠస్తం అయిందని చెప్పారు. దేగపూడి-బండేపల్లి కాలువ కలకాదని, దీనిని సాకారం చేస్తానని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు ప్రచారంలో కాకాణి చేసిన వాగ్దానం ఆడియో రైతులకు సభలో వినిపించారు. 2019ఎన్నికల్లో తాను గెలిస్తే బండేపల్లి-దేగపూడి లింకు కాలువను పూర్తి చేసి 2024 ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పిన కాకాణి వాయిస్‌ను వినిపించారు. అయితే దురదృష్టవశాత్తు నేను ఓడిపోయాయని, 2014లో గెలిచిఉండి ఉంటే లింకు కాలువను పూర్తి చేసి చేసి ఉండేవాడని, అయినప్పటికి ఎమ్మెల్సీ కోటాలో మంత్రి అయి దానికి టెండరు వేయించానని చెప్పారు. సొంత వైకాపా పార్టీ ఎమ్మెల్యే అయిన మల్లిఖార్జునరెడ్డి తమ్ముడు రఘునాథరెడ్డి ఈ కాలువ పనులు ప్రారంభిస్తే పదిశాతం కమీషన్ ఇవ్వనందున మేడా రఘునాథరెడ్డి పనులు ఆపించి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తరిమివేశాడని ఆరోపించారు. కృష్ణపట్నం పోర్టు మూతపడే దశకు వచ్చిందని, ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయని, కమీషన్ కోసం కాకాణి చేసిన దోపిడికి కృష్ణపట్నం పోర్టు కోసం రైతులు చేసిన త్యాగం వృథా అయిందని తెలిపారు. లారీ బాడుగులపై వచ్చే కమీషన్‌పై కాకాణి చేస్తున్న అడ్డగోలు దోపిడిని సోమిరెడ్డి తూర్పారు పట్టారు. ఈ ఫలితంగా కృష్ణపట్నం పోర్టు నుండి ఆదానీ తమిళనాడులోని తోటపల్లి, ఎర్నూరుకు రవాణాను సిఫ్ట్ చేశారని, కృష్ణపట్నం మూతపడే దశకు కాకాణి తీసుకువచ్చారని అన్నారు. కాకాణి నిర్వాహకం వల్ల 750 ఎకరాల ఉప్పు కయ్యలు బీడుబారిపోయాయని తెలిపారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిలో మొత్తం నెగిటివ్ ఆలోచన అని, మంచి చేసే ఆలోచన లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నా ఫ్రెండ్ ఫ్రెండ్ అంటూ ఏకదాటిగా చేసిన ఆరోపణలు, విమర్శలతో ముంచెత్తారు. ముందుగా బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తండ్రి రాజగోపాల్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. పలువురు వృద్ధ మహిళలకు సోమిరెడ్డి శాలువాలు కప్పారు. ఆ గ్రామ టీడీపీ నాయకులు బాణసంచా శబ్దాలతో తీన్మార్ మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ఉడత మస్తానయ్య, ఉడత రవి, ఉడత మురళి, ఉడత రాజేంద్ర, ఎరగల రమేష్, ఎరగల సుధాకర్, నోసిన బాలు, నోసిన రమణయ్య, ఎరగాల రాజగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, పచ్చిపాల రామిరెడ్డి, నూనె లక్ష్మయ్య, వేణురెడ్డి, వి.మస్తాన్ నాయుడు, కు.మధునాయుడు, ఎం.సుధాకర్‌రెడ్డి, సానె వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్, చల్లగిరి చిట్టిబాబు, చల్లగిరి ప్రసాద్, ఎం.ప్రసాద్, ఎస్‌కే అమీర్‌భాషా, పి.దశరథరామిరెడ్డి, మన్నారపు రఘురామయ్య, వై.యానాదినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించిన ఎమ్మెల్యే

**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** మండలంలోని వరిణిచెరువు కింద పంట పొలాలకు సాగునీరు అందించిన కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని రైతులు వెల్లడించారు. వరిణి చెరువు వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దాసరి కరుణాకర్, బెల్లంకొండ శ్రీధర్, తిరుపతిలు మాట్లాడుతూ మండలంలో వరి పంట పొలాలకు సాగునీరు అందించడంలో ప్రసన్నకుమార్‌రెడ్డి కృషి చేశారని తెలియజేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సాగునీరు సరఫరాకు అంతర్యం కలగకుండా రైతులు బాగుంటేనే ఆలోచనతో జేసీబీల ద్వారా కాలువల్లో పూడికతీత కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ఏఎంసీ ఛైర్మన్ పూండ్ల అచ్యుత్‌రెడ్డి, కాటంరాయుడు నవీన్‌రెడ్డిల సహకారంతో సాగునీరుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా అవుతున్నాయని తెలిపారు. కొంత మంది వ్యక్తులు మేం రైతులకు సాగునీరు అందించామని చెప్పుకుంటున్నారు. కానీ ఎమ్మెల్యే చొరువతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. రైతులు నెల్లూరు చెంచురత్నం, రామచంద్రపురం సర్పంచ్ కే.శీనయ్య, నరేష్, టి.శీనయ్య, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా వరదరాజస్వామి ఆలయ ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకారం



బుచ్చి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీవరదరాజస్వామి దేవస్దానం ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. దేవస్దానం ఇఒ విరుపార్ఝుల గిరికృష్ణా ట్రస్టు బోర్డు ద్వారా ప్రమాణస్వీకారం చేయించారు. ఛైర్మన్‌గా పిల్లిళ్ల సాగర్, మరియు ట్రస్టు బోర్డు మెంబర్లు అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే వారందర్ని అభినందిస్తు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఇస్రో చరిత్రలో మరో విజయం- అభినందనలు తెలిపిన వీపీఆర్

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) శనివారం చేపట్టిన ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావడంపై రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్‌వీ ఎఫ్- 14 ద్వారా ఇన్‌శాట్-3 డీఎస్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టడం దేశానికే గర్వకారణ మన్నారు. వాతావరణ మార్పులపై ఈ ఉపగ్రహం పరిశోధించనుందని అన్నారు. ఈ ఘనత సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ప్రయోగంతో ఇస్రో అంతరిక్ష రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానం సాధించిందని అన్నారు.






## దర్గాలో భక్తుల రాకపోకలకు ఇబ్బంది



**అనుమసముద్రంపేట ,ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్‌పేటలోని శ్రీహజరత్ ఖాజా రహమతుల్లా నాయబేరసూల్ వారి దర్గాలోపల ప్రధాన దారికి ఇరువైపులా దుకాణాదారులు ఆక్రమించుకొని ముందుకు రావడంతో భక్తుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. దర్గా ప్రధానగేటు నుండిమసీదు వరకు దారికి ఇరువైపులా టెంకాయలు, పూజా సామాగ్రి విక్రయించే దుకాణాలు ఏర్పాటు చేసి ఉన్నారు. ఈదుకాణాదారులు ఒకరిపై ఒకరు పోటాగా ముందుకు రావడంతో దారి ఇరుకుగామారి రాకపోకలకు అసౌకర్యం నెలకొంది. ముఖ్యంగా శుక్ర, శని, ఆదివారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది అలాంటి సమయంలో మరింత ఇబ్బందులు పడాల్సి వస్తుందని భక్తులు వాపోతున్నారు. గతంలో ఒకటిరెండు దుకాణాలు మాత్రమే ఉండేవి వాటి సంఖ్య ని మరిన్ని దుకాణాలను పెంచుతూ ముతవల్లి హయాంలోనే మరిన్ని దుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వక్ఫ్‌బోర్డ్ ఆధ్వర్యంలో దర్గా నిర్వహణ జరుగుతున్నా షాపులు మాత్రం యధావిధిగానే కొనసాగుతున్నాయి. ఈషాపుల వలన భక్తులకు తీవ్ర అసౌకర్యంతోపాటు ఇబ్బందిగా మారింది. చిరుహోటల్స్‌ను , టీ అంగళ్ళను దర్గా ఆవరణలోనే ఏర్పాటు చేయడం వలన వాటి వ్యర్థాలను అక్కడే పడేయడం ద్వారా దోమలు ఎక్కువై పారిశుధ్యం దెబ్బతింటుంది. తరచూ దోమల నివారణకు వక్ఫ్‌బోర్డ్ అధికారులు చర్యలు తీసుకున్నా ఈ హోటల్స్ వలన పారిశుధ్యం దెబ్బతిని మళ్ళీమళ్ళీ దోమలు వస్తూనే ఉన్నాయి. అలాగే రాకపోకలకు కూడా ఇబ్బందులు పడుతూ ఒకరినొకరు నెట్టుకుంటూ వెళ్ళే పరిస్థితి నెలకొనడంతో మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వక్ఫ్‌బోర్డ్ ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి దారి వెడల్పుకు చర్యలు తీసుకోవాలని , ఈ హోటల్స్, టీ అంగళ్ళను తొలగించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## నేడు కావలిలో జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

**కావలి రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** కావలి తుమ్మలపెంట రోడ్డులో విశాలమైన ప్రాంగణంలో జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. జనసేన పార్టీ నూతన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రారంభోత్సవానికి జనసేన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆరం యూసఫ్‌ఖాన్, జాతీయ మీడియా అధికార ప్రతినిధి, హెడ్-కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ వేములపాటి అజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు జానీమాస్టర్, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక జెండా చెట్టు వద్ద నుండి కార్లు, బైక్‌లతో పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో వైసిపి పార్టీకి చరమగీతం పాడి జనసేన, టిడిపి కూటమితో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారించి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ప్రారంభోత్సవానికి, ర్యాలీకి కావలి నియోజకవర్గ ప్రజలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.



## క్షయ వ్యాధి క్రమంగా తగ్గుతుంది



**కోవూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** జిల్లాలో గతంతో పోలిస్తే క్షయ వ్యాధి కేసులు క్రమక్రమంగా తగ్గుముఖం పట్టాయని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం, లేగుంటపాడు, మోడేగుంట గ్రామాల్లో గతంలో టీబీ వచ్చి ప్రస్తుతం పూర్తిగా నయమైన వ్యాధిగ్రస్తునితో శనివారం ఆయన ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం దాతల సహకారంతో బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ వ్యాధిగ్రస్తులకు క్రమం తప్పకుండా మందులు ఇవ్వడం వలన ఈ వ్యాధి నయం అవుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 37 గ్రామ పంచాయతీలను క్షయ వ్యాధి లేని గ్రామాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అందులో కోవూరు మండలంలో పోతిరెడ్డిపాలెం, లేగుంటపాడు మోడేగుంట గ్రామాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా గతంలో ఈ వ్యాధి సోకి ప్రస్తుతం పూర్తిగా నయం అయిన వారి ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను వాకబ్ చేయడం జరిగిందన్నారు. ఈ వ్యాధి సోకిన వారిని ఆరోగ్య సిబ్బంది క్రమం తప్పకుండా మందులు అందించిన రెండు నెలల తర్వాత గళ్ల పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దానిని అనుసరించి వారికి మందులు వాడే క్రమాన్ని పెంచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీబీ వ్యాధికి సంబంధించిన ఉద్యోగులు ఉన్నారు.

## యానాదుల హక్కులపై అవగాహన సదస్సును విజయవంతం చేయండి



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** ఈనెల 19వ తేదీ సోమవారం తలపెట్టిన యానాదుల హక్కులపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు బత్తిన లక్ష్మణ శేఖర్ పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరు నగరంలోని వెన్నలకంటి రాఘవయ్య భవన్ నందు ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ సోమవారం నెల్లూరు నగరంలోని స్థానిక వెన్నల కంటి రాఘవయ్య భవన్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం స్థానిక టౌన్ హాల్ నందు యానాదుల రాజకీయ హక్కులు, సమస్యలు తదితర అంశాలపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అధికారులు, అనధికారులు పాల్గొని దిశానిర్దేశం చేస్తారని జిల్లా వ్యాప్తంగా యానాదులు పాల్గొని అవగాహన పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకరరావు, చౌటూరు శీనయ్య, సులోచన, సుబ్రహ్మణ్యం, కోటేశ్వరమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దినేష్‌రెడ్డి అవగాహన లేని ఆరోపణలు చేయడం సరికాదు



**బుచ్చి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అవగాహన లేని ఆరోపణలు చేయడం సరికాదని పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ ఛైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి హితవు పలికారు.వైసిపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు

కోవూరు నియోజవకర్గంలో టిడిపిని బలోపేతం చేసింది నేను. అప్పట్లో చంద్రబాబునాయుడు అర్ధగంట సేపు గోవర్ధన్‌రెడ్డి పోటి చేయి గెలస్తావని చెబితే నాకు ఆర్ధిక పరిస్దితులు బాగులేక వద్దని చెప్పాను. నీకు చిన్నవయస్సులో నియోజకవర్గం ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగిస్తే సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. మీనాన్నకు భీ ఫాం ఇప్పించింది నేను. కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడిది ఒకటి అయితే మీరు దానిని వక్రీకరించి విమర్శలు చేశారు. వవ్వేరు బ్యాంకు ప్రతిష్ట దెబ్బతింటుందని మేము చాలా జాగ్రత్త వహించాం. వవ్వేరు బ్యాంకు ఛైర్మన్‌గా ఆరోపణలు వచ్చిన సమయంలో సూరా శ్రీనివాసులురెడ్డిపై ఎటువంటి కేసులు పెట్టించలేదు.ఆప్పట్లో ఆరోపణలు చేసింది మీ తెలుగుదేశం నాయకులే! ఒక్కసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. శీనయ్య పార్టీని వీడిపోతు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపైన ఆరోపణలు చేయడం సరికాదని చెప్పారు. గెలుపు ఓటములు దైవాదీనాం ప్రజలు నిర్ణయిస్తారు. పెన్నాడెల్టా ప్రాజక్టులో 4 వందల కోట్లు అవినీతి జరిగిందని ఆరోపించారు. అసలు పెన్నాడెల్టా ప్రాజక్టు అంటే ఏమిటు తెలుసా అని ఆయన ప్రశ్నించారు. మొత్తం 380 కోట్లు జిల్లా వ్యాప్తంగా మంజూరు అయ్యాయి, అప్పట్లు మీనాన్న కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. కేవలం నేను పనులు చేసింది కోటి 40 లక్షల రూపాయాలు మాత్రమే . ఇతర్లు చెప్పిన మాటలు విని విమర్శించడం సరికాదు. పెద్దలను గౌరవించడం మొదటి నేర్చుకో. నీ తండ్రి ఎలాంటి అవినీతి చేయలేదని జొన్నవాడ దేవస్దానంలో ప్రమాణస్వీకారం చేస్తావా అని ఆయన ప్రశ్నించారు. కోవూరు నియోజవకర్గంలో జరిగిన విధంగా జిల్లాలో ఏ నియోజకర్గంలో ఇంత అభివృద్ది జరగలేదు .ఎన్నికలు రెండు నెలలు ఉన్నాయి. నీపని నువ్వు చేసుకో అంతేకాని ఇతరులపైన లేని పోని అరుపణలు చేయడం సరికాదని హితవు చెప్పారు.అనంతరం మైనార్టీనాయకులు షేక్ .అల్లాబక్ష, టౌన్ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతు ప్రసన్నకుమార్‌రెడ్డి వాళ్ల కుటుంబం జిల్లాలోనే ఒక గుర్తుపు కలిగిన కుటుంబం.వారు ఆస్తులు పోగొట్టుకున్నారు తప్ప కూడ బెట్టుకోలేదు. వాస్తవాలు తెలుసుకొని దినేష్‌రెడ్డి మాట్లాడాలని వారు హితవు చెప్పారు.వైసిపి నాయకులు చెర్లో సతీష్‌రెడ్డి, కోడూరు మధుసూదన్‌రెడ్డి, మోర్ల మురళీ పలువురు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## కోతలు లేకుండా 9 గంటల పాటు రైతులకు కరెంట్ సరఫరా చేయాలి

### విద్యుత్ శాఖ డిఇని కలిసిన రైతు నేతలు

**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** కరెంటు కోతలు లేకుండా రైతులకు సాగునీటి కోసం 9 గంటల పాటు విద్యుత్ సరఫరాను కొనసాగించాలని రైతు నేతలు డిమాండ్ చేశారు. శనివారం కావలి విద్యుత్ శాఖ డిఇని సిపిఐ రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నేత వేలమూరి శివశేఖర్‌రెడ్డి, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజులు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. కావలి డివిజన్ పరిధిలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. అదును దాటి పంటలు వేయడం వల్ల నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. వ్యవసాయ సాగుకు వేళపాళా లేకుండా విద్యుత్ కోతల్ని విధిస్తున్నారన్నారు. దీంతో రైతులు సాగునీటి కోసం తల్లడిల్లుతున్నారన్నారు. వ్యవసాయ బోర్లకు 9 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదన్నారు. రైతుల మనుగడ కష్టతరంగా మారిందన్నారు. విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదన్నారు. అందుచేత కోతలు లేకుండా నిరంతరం 9 గంటల పాటు కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.